

యాపలపాయతండాలో పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

# గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

చందంపేట, అక్టోబర్ 3 : గ్రామాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం చందంపేట మండలం బండమీదితండాలో రూ.3.12 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం, రేకులగడ్డలో రూ.1.11 కోట్లతో బీటీ రోడ్డు, నల్లచెలమూలలో రూ.1.60 కోట్లతో, పెద్దమూలలో రూ.4.83 కోట్లతో, కాక్రావత్‌తండాలో రూ.1.56 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. యాపలపాయ తండాలో రూ.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు, గాగ్లాపురంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడంతో పాటు రూ.1.20 కోట్లతో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలకు రోడ్డు వసతి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. బీటీరోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతో గ్రామాల స్వరూపం పూర్తిగా మారిపోయిందన్నారు. తమ తండాలకు వచ్చిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు గిరిజనులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ నూన్సావత్ పార్వతీచందునాయక్, జడ్పీటీసీ నేనావత్ బుజ్జిలచ్చిరాం, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, ఉపాధ్యక్షుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షుడు కేతావత్ లక్ష్మణ్‌నాయక్, రమావత్ మోహన్‌కృష్ణ, జక్కుల మున్నయ్య, నాగిళ్ల జంగమ్మ, పాలగోని సత్యనారాయణగౌడ్, మహేశ్ కుమార్, కేతావత్ సుశీలాశంకర్‌నాయక్, రాములుగౌడ్, శోభన్, లక్ష్మణ్‌నాయక్, లాల్ సింగ్, నర్సయ్య, రావుల శ్రీనివాస్, బలవద్దిరాజు, రవి, దేవానాయక్ పాల్గొన్నారు.

### నేరేడుగొమ్ములో

మన ఊరు-మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమంలో భాగంగా నేరేడుగొమ్ము మండలంలోని దాసర్లపల్లి తండాలో రూ.57.60 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మాహన్మానాయక్, జడ్పీటీసీ కేతావత్ బాలు, పీఏసీఎస్ చైర్మన్ ముక్కమల బాలయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, సర్పంచ్ కేతావత్ రజితానరేశ్, ఆరేకంటి రాములు, కేతావత్ రవీందర్, బషీర్, వడ్త్య బాలు, దూడ బావోజీ, కుంభం నరేశ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సాగర్ నియోజకవర్గ అభివృద్ధి

- ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్
- పలు గ్రామాల్లో రూ. 8.30కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రాముడుగులో పబ్లిక్ ట్యాప్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా, అక్టోబర్ 3 : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే నాగార్జునసాగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సారథ్యంలోని ప్రభుత్వానికే పట్టం కట్టాలని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం అనుముల మండలంలోని కొరివేనుగూడెం, మధారిగూడెం, రామడుగు, చింతగూడెం, యాచారం, మారేపల్లి, తిమ్మాపురం, పులిమామిడి, శ్రీనాథపురం గ్రామాల్లో రూ. 8.30 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. మండలంలోని రాముడుగ గ్రామంలో యువకులకు క్రికెట్‌కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లేదని, నెలకు రూ. 600 మించి పింఛన్ ఇవ్వడం లేదన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి కేసీఆర్ సీఎంగా ఉండడంతో తెలంగాణలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే నియోజకవర్గంలో అభివృద్ధి మొదలైందన్నారు. గడిచిన రెండేండ్ల కాలంలో అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 30 నుంచి రూ. 70 లక్షలు మంజూరు చేసిందన్నారు. కొన్ని గ్రామాల్లో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, 16 ఏండ్లు మంత్రిగా పని చేసిన జానారెడ్డి గ్రామాల్లో కనీసం మౌలిక వసతులు కూడా కల్పించలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో 20 ఏండ్లు నత్తనడకన సాగిన వరదకాల్వను పూర్తి చేయడంతో పాటు ఎడమ కాల్వ ఎగువ భాగంలో ఉన్న టేలాండ్ భూములకు సాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించడం ద్వారా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మండలంలోని కొరివేనుగూడెం, మదారిగూడెం గ్రామాల్లో రూ. 20 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు, రూ. 2.80 లక్షలతో మదారిగూడెం వరకు బీటీరోడ్డు పనులకు, చింతగూడెంలో రూ. 50 లక్షలు, రామగుడులో రూ. కోటి, యాచారంలో రూ. 90 లక్షలు, మారేపల్లిలో రూ. 90 లక్షలు, పులిమామిడి గ్రామంలో రూ. 40 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రామడుగు తిమ్మాపురం గ్రామాల మధ్య రూ.2.30 లక్షలతో, శ్రీనాథపురం ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి బంటువారిగూడెం వరకు రూ.1.10 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కొరివేనుగూడెంలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రామడుగులో రూ.32 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్, మారేపల్లిలో రూ.20 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఆప్కాబ్ మాజీ చైర్మన్ ఎడవల్లి విజయేందర్‌రెడ్డి, హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశం, వైస్ ఎంపీపీ మాలే అరుణాసత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, మండల ప్రధాన కార్యదర్శి ఎన్నమల్ల సత్యం, ఎంపీటీసీలు ఉర్లగొండ వెంకటయ్య, కొండ రమేశ్, పేరూరు దేవస్థాన కమిటీ చైర్మన్ రాయనబోయిన రామలింగయ్య, మార్కెట్ డైరెక్టర్లు పోశం శ్రీనివాస్‌గౌడ్, సురభి రాంబాబు, యువజన నాయకుడు పంగ లక్ష్మణ్‌యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు, మేరెడ్డి వెంకట్‌రెడ్డి, కుందారపు సైదులు, బొమ్మిశెట్టి పద్మావెంకటేశ్వర్లు, వెంకట్రాంరెడ్డి, పాశం రవీందర్‌రెడ్డి, చెరుపల్లి రాములు, గుండెబోయిన వెంకన్న, మాలే వెంకట్‌రెడ్డి, బొప్పని విజయ్‌కుమార్, దశరథ, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### బతుకమ్మ చీరెల పంపిణీ

హాలియా :బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు అందిస్తున్న చీరెలను మండలంలోని కొరివేనుగూడెం, రామడుగు, పులిమామిడి, శ్రీనాథపురం గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పంపిణీ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సంస్కృతిని సీమాంధ్ర పాలకులు ధ్వంసం చేయారన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో మన సంస్కృతి సంప్రదాయాలకు జీవం పోశారన్నారు. రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు.

# అధిక సాంద్రత పత్తి సాగుతో లాభాలు

- జాతీయ పత్తి పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ ఆముద



రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

కొండమల్లేపల్లి, అక్టోబర్ 3 : రైతులు పత్తి పంటను అధిక సాంద్రత విధానంతో సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందని జాతీయ పత్తి పరిశోధనా సంస్థ కోయంబత్తూరు శాస్త్రవేత్త డాక్టర్ ఆముద అన్నారు. మంగళవారం మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో అధిక సాంద్రత విధానంలో సాగు చేసిన పత్తి పంటను కేవీకే శాస్త్రవేత్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రత విధానంతో పత్తి సాగు చేస్తే పంట దిగుబడి ఒకేసారి వస్తుందన్నారు. దాంతో యాసంగిలో మరో పంటను సాగు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, రైతులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో పని చేస్తే గుర్తింపు : ఎంఈఓ రాము



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ, సర్పంచ్

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 3: వృత్తి నిబద్ధతతో పని చేసే వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని ఎంఈఓ తరి రాము అన్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన అల్వాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాపోలు పరమేశ్, నియోజకవర్గస్థాయి అవార్డు పొందిన ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అరుణకుమారిని మంగళవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంకీస్ పాపిరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ నాంపల్లి సైదులు, సీఆర్పీ నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు ఇండ్ల పట్టాల పంపిణీ

నందికొండ, అక్టోబర్ 3 : నందికొండ మున్సిపాలిటీలో 58 జీఓ కింద అర్హులైన వారికి బుధవారం ఎమ్మెల్యే నోముల భగత్ చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనుషారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హిల్‌కాలనీ రెడ్డి ఫంక్షన్‌హాల్లో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి అర్హులైన లబ్ధిదారులు హాజరు కావాలని కోరారు.

# నేడు కొండమల్లేపల్లి మండల సర్వసభ్య సమావేశం

కొండమల్లేపల్లి, అక్టోబర్ 3 : మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బాలరాజురెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

# నేడు నియోజకవర్గంలో మంత్రి జగదీశ్‌రెడ్డి పర్యటన

- దేవరకొండలో డబుల్ బెడ్రూం ఇండ్లు ప్రారంభం




ప్రారంభానికి సిద్ధమైన గుడిపల్లి తాసీల్దార్ కార్యాలయం

దేవరకొండ, అక్టోబర్ 3 : దేవరకొండ పట్టణ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 560 డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయాన్ని బుధవారం మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాంతో పాటు పెంచికల్‌పహాడ్‌లో రూ.2 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని మంత్రి, ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

### గుడిపల్లిలో తాసీల్దార్ కార్యాలయం ప్రారంభం

పెద్దఅడిశర్లపల్లి : కొత్త మండలంగా ఏర్పాటైన గుడిపల్లిలో తాసీల్దార్ కార్యాలయాన్ని, కొత్తగా నిర్మించిన పీహెచ్‌సీ భవనాన్ని బుధవారం మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రారంభించనున్నారు. అనంతరంగా జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల సాధన సమితి ఆధ్వర్యంలో 2వేల మందితో నిర్వహించే కృతజ్ఞత సభలో వారు పాల్గొంటారు. సభకు హాజరైన వారందరికీ భోజన వసతి కల్పించనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముచ్చర్ల శ్రీకాంత్ తెలిపారు. మండల ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నేడు కొండమల్లేపల్లిలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పర్యటన

కొండమల్లేపల్లి, అక్టోబర్ 3 : మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ బుధవారం రానున్నట్లు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.90 లక్షలతో నిర్మించిన ఫిష్ మార్కెట్, రూ.57 లక్షలతో హైదరాబాద్ రోడ్డులో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్, రూ.40 లక్షలతో నిర్మించిన స్త్రీ శక్తి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.